


తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| ఆదివారం 27 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్: అందుబాటులోకి ఎప్పుడంటే?

**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.లబ్ధిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొంగులేటి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు మార్పు చేర్పులను సూచించారు.మంత్రి సూచనల మేరకు మార్పులుచేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి చెప్పారు. కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఇందుకు చేయాల్సిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి.గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక నుంచి ఇళ్ల కేటాయింపు వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వినియోగించుకోవాలన్నారు. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అధికార యంత్రాంగం పనిచేయాలని మంత్రి ఆదేశించారు. కాగా, ఇందిరమ్మ ఇళ్లపై.. ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమంలో అప్లికేషన్లను స్వీకరించిన




విషయం తెలిసిందే. ఈ నెలఖారు అయ్యేసరికి ఎలానైనా అర్హులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవు తోంది. అక్టోబర్ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి తొలివిడతగా 3500 నుంచి 4000 ఇళ్లను మంజూరు చేయబోతున్నామని మంత్రి పొంగులేటీ ఇటీవల ప్రకటించారు.వచ్చే నాలుగు సంవత్సరాలలో రాష్ట్రంలో అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ హౌసింగ్ స్కీంలో భాగంగా ఇళ్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని మంత్రి తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో కనీసం 20 లక్షల ఇళ్లకు తగ్గకుండా నిర్మిస్తామన్నారు. కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలు, ఎలాంటి తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే ఈ ప్రభుత్వ ఆశయమని స్పష్టం చేశారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్. ఎలాంటి భేషజాలకు పోకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావలసిన వాటా,నిధులు రాబట్టుకుంటామన్నారు.

## క్రమశిక్షణగల ఫోర్స్‌లో ఉండి ఆందోళనలు చేయడం సరికాదు

**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణలో పోలీసుల్లో తిరుగుబాటు స్టార్ట్ అయిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులపై తాజాగా పోలీసులు సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తుంది.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బెటాలియన్ పోలీసులు సీఎం రేవంత్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తున్నారు.అయితే..ఈ నేపథ్యంలోనే స్పెషల్ పోలీసుల ఆందోళనలపై తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డి స్పందించారు. పోలీస్ బెటాలియన్స్‌లో ఆందోళన చేసినవారిపై చర్యలకు రంగం సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. సెలవులపై పాత పద్ధతిని అమలు చేస్తామని చెప్పినప్పటికీ.. మళ్లీ ఆందోళనలకు దిగడంపై పోలీస్‌శాఖ సీరియస్ అయ్యింది. పోలీస్ శాఖలో క్రమశిక్షణ ఉల్లంఘన సహించమని డీజీపీ తెలిపారు.అంతేకాకుండా.. శాఖాపరమైన చర్యలకు రంగం సిద్ధం చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక శక్తుల హస్తం ఉందని అనుమానం ఉందని డీజీపీ జితేందర్ రెడ్డి అన్నారు. క్రమశిక్షణగల




ఫోర్స్‌లో ఉండి ఆందోళనలు చేయడం సరికాదని, ఎంతో కాలం నుంచి రిక్రూట్‌మెంట్ ప్రక్రియ సజావుగా సాగుతోందని డీజీపీ అన్నారు. మన దగ్గర ఉన్న రిక్రూట్‌మెంట్ వ్యవస్థనే అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని, ఆందోళనలు చేసినవారిపై రెండు చట్టాల ప్రకారం చర్యలకు ఆదేశించినట్లు ఆయన తెలిపారు. పోలీసులు ఆందోళన చేయడం క్రమశిక్షణ ఉల్లంఘనే అని డీజీపీ తెలిపారు.

## డిప్యూటీ సీఎం భట్టి, మంత్రుల ఫోన్లు ట్యాపింగ్.. సీఎం రేవంత్‌పై కేటీఆర్ సంచలన ఆరోపణలు.



**శాసన సభ నెట్ వర్క్ :** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ అంశం తీవ్ర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలు, వ్యాపారులు, రియల్టర్ల ఫోన్లు ట్యాపింగ్ చేసిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆరోపణలు చేసింది. సీఎం రేవంత్ సహా.. మంత్రులు తీవ్ర స్థాయిలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఇక ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీస్ ఉన్నతాధికారులు అరెస్టై విచారణ ఎదుర్కొంటున్నారు. బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఆరోపణలు చేస్తుంటే.. రివర్స్ ఎటాక్‌లో సీఎం రేవంత్‌పై మాజీమంత్రి కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి సొంతమంత్రులతో పాటు ప్రతిపక్ష నేతల ఫోన్లను టాప్ చేస్తున్నారని సంచలన కామెంట్స్ చేశారు. హైదరాబాద్‌లో ఓ మీడియా ఛానెల్ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్.. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. దమ్ముంటే కెమెరాల ముందు ఈ అంశంలో లై డిటెక్టర్ పరీక్షకు రావాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన సవాలు స్వీకరించి బహిరంగంగా ఫోన్ ట్యాప్ చేయడం లేదని ప్రకటించాలన్నారు. తెలంగాణలో మంత్రులతో పాటు తన ఫోన్ ట్యాపింగ్ చేయట్లేదని చెప్పాలన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.అక్కడ రాహుల్ గాంధీ డెమోక్రసీ అది ఇది అని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇక్కడ మాత్రం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న పిల్లల మీద ఆ పార్టీ సీఎం రేవంత్ కేసులు పెడుతున్నాడని ఆక్షేపించారు. బుల్డోజర్లను ఎలా అడ్డుకోవాలి.. పార్టీ క్యాడర్‌ను ఎలా కాపాడుకోవాలనేది తమ మొదటి బాధ్యత అని చెప్పారు. మళ్లీ ప్రజల నమ్మకాన్ని ఎలా గెలుచుకోవాలనేదానిపై కసరత్తు చేస్తున్నామన్నారు.ఇక అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమిపైనా స్పందించారు. కేసీఆర్ జీవితంలో చాలా చూశారని.. ఇలాంటి ఓటమికి ఆయన భయపడరని చెప్పారు. కేసీఆర్ ఎలాంటి షాక్‌లో లేరని.. అనునిత్యం తెలంగాణ గురించి మాత్రమే ఆలోచిస్తారని చెప్పారు. ఆయన తెలంగాణ కోసం మాత్రమే ఆందోళన చెందుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ అనేది అధికారం కోసం కాదని.. తెలంగాణ బాగు కోస మాత్రమేనని చెప్పారు.

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన తెలంగాణ ఉద్యమకారులు.

**తుర్కయంజాల్, అక్టోబర్ 26(శాసన సభ ) :** కేంద్రమంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి ని తెలంగాణ ఉద్యమకారుల నేతలు కలిశారు టీయూఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో కిషన్ రెడ్డిని కలిసి తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బచ్చిగళ్ల రమేష్, నాయకులు తూళ్ల నర్సింహ గౌడ్, కదారి అనిల్,



ఉద్యమకారులు అండేకార్ బాబులాల్, అందేకార్ నర్సింగ్ రావు, పండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన బెల్లి సత్తయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 25 :** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామానికి చెందిన బెల్లిసత్తయ్య ఇటీవలే మరణించడం జరిగింది. బెల్లి సత్తయ్య కుటుంభం ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలిసి, నలుగురు కుమార్తెలు పేదవారు కావడంతో వారికి కురుమ సంఘం తరఫున వారి కుటుంబానికి తోచినంత సహాయం చేయడం జరిగింది. కుటుంబ పెద్ద చనిపోవడం ఆ కుటుంబానికి తీరని లోటు అని కురుమ సంఘం సోదరులు అన్నారు. ఈ నగదును గురువారం సాయంత్రం బెల్లి సత్తయ్య భార్య అయిలమ్మకు 43,000 రూపాయల చెక్కును శుక్రవారం నాడు కురుమ సంఘం తరఫున అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



గ్రామ కురుమ యాదవ సంఘం అధ్యక్షుడు కొట్టాముల శ్రీనివాస్,పట్నం భాష,కొట్టాముల శ్రీశైలం,పట్నం కొండయ్య,సూద కృష్ణ, కొలను రాజు ఆసనగారి రంజిత్, బజారుబిక్షపతి, సల్తాని భాష తదితరులు పాల్గొన్నారు,

# చింతపల్లి మార్కెట్ యార్డులో 27న ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 25 :** చింతపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఈనెల 27న వనస్థలిపురం ప్రసాద్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రసాద్ హాస్పిటల్ చైర్మన్ చైతన్య రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాల ప్రజలు,వయో వృద్ధులు వితంతువులు,వికలాంగులు,ఈఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్య శిబిరంలో డయాబెటాలజీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ,ఆర్థోపెడిక్స్, పీడియాటిక్స్, జనరల్ సర్జరీ, తదితర విషయాలపై వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని ప్రతి ఒక్కరు పరీక్షల అనంతరం ఉచిత మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఎంపీ రఘువీర్ రెడ్డి,దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్,తదితర నాయకులు హాజరు కానున్నారని తెలిపారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో బొట్టు శివ కుమార్

**చండూర్ అక్టోబర్ 26 (శాసనసభ న్యూస్) :** లపంగి నరసింహ్మా – లక్ష్మి దంపతుల చిన్నారులకు నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం భారతి గార్డెన్స్ వట్టిపల్లి ఎక్స్ రోడ్డు మర్రిగూడెం లో శనివారం నిర్వహించిన పట్టు వస్త్రాలంకరణకు హాజరై మనోహర్, అనన్య లను ఆశీర్వదించిన కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బొట్టు శివకుమార్. ఆయనతో పాటు బోట్ట రాంబాబు, పబ్బు బన్నీ, బొట్ట రవితేజ, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలకు తాళం వేసి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల ధర్నా

**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 26 :** చింతపల్లిమండలం నెల్వలపల్లి ప్రాథమిక కొన్నత పాఠశాల ముందు శనివారం నాడు గ్రామస్థులు ప్రభుత్వ పాఠశాలకు తాళం వేసి ప్రభుత్వం మా పాఠశాలకు కేటాయించిన టీచర్ ను మా పాఠశాలకే పంపాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా గజ్జల వెంకట్ రెడ్డి, గొడ్డటి మధు యాదవ్ మాట్లాడుతూ మా పాఠశాలలో ప్రాథమికొన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఉండగ ఉపాధ్యాయులు 37సబ్జెక్ట్స్ బోధించాలి కానీ మా పాఠశాలకు ప్రభుత్వం చే నిర్ణయించబడ్డ పోస్టులు 7వుండగా కేవలం ముగ్గురు ఉపాధ్యాయుల తో బోధన నిర్వహిస్తుండగా గ్రామస్తులు, ఉపాధ్యాయ తల్లిదండ్రులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ప్రభుత్వం డీఎస్సీ నియామకాలలో ఎస్జిటి టీచర్ ను ఈ నెల 17న నియమించారు. ఎటువంటి ప్రభుత్వ ఆదేశాలు లేకుండా ఆ టీచర్ పోలేపల్లి




రాంనగర్ ప్రాథమిక పాఠశాల కు పంపడం జరిగింది. మా పాఠశాలకు కేటాయించిన టీచర్ ను మాస్కూల్ కే పంపాలని అధికారులను కోరుతున్నారు. అక్రమ డిప్యూటేషన్ పై పంపిన జిల్లా అధికారి పై చర్యలు తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# గ్రంథాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేత



**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 25 :** ఇబ్రాయింపట్నం మండలం (పెత్తుల్ల)తూలేకలాన్ గ్రామానికి చెందిన యువత జిల్లా గ్రంథాలయ చైర్మన్ అలుగంటి మాదుసూదన్ రెడ్డి ని కలసిన యువత గ్రంథాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జర్గింది. ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ మాదుసూదన్ రెడ్డి మాట్లాడుతూ యువత కోసం పెత్తుల్లలో గ్రంథాలయ నిర్మాణానికి నిధులు కేటాఇస్తానని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రములో ఇబ్రాయింపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెండ్ కోదూరి రమేష్, సత్తు శేషాంక్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు కోదూరి పండు, దోమ సుదర్శన్ రెడ్డి, సత్తు నారన్ రెడ్డి, బోడ మహేందర్, బోడ విజయ్, మనోహర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రభు, జక్కుల మల్లేష్, కోదూరి విరేష్, శంకర్, రాజు, వెంకటేష్, మహేష్ సాయి, మహేష్,మల్లేష్, శివ, మహేందర్ రెడ్డి, శ్రీకాంత్, శ్రీశాంత్, బుగ్గారములు ,యాదయ్య, అంజయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పాషా నరహరి ల ఆశయ సాధన కోసం కృషి

- సిపిఎం పార్టీ జిల్లా విస్తరణకు కోసం కృషి
- ఇబ్రహీంపట్నం లో జూనియర్ కళాశాల కోసం కృషి
- 1989 అక్టోబర్ 26న లింగంపల్లి గేటు వద్ద హత్య
- యోధులను మర్చిపోలేము
- గ్రామ గ్రామాన పాషా నరహరి 35వ వర్ధంతి వేడుకలు

**యాచారం శాసనసభ న్యూస్ ( అక్టోబర్ 26):.** మహబూబ్ పాషా నరహరిలా ఆశయ సాధన కోసం కృషి చేయాలని సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఆలంపల్లి జంగయ్య అన్నారు. శనివారం మండల పరిధిలో చింతపట్ల, మేడిపల్లి, గ్రామాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాషా నరహరి 35వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ... పాషా, నరహరి మంచాల మండలం, జాపాల గ్రామంలో పేద కుటుంబంలో జన్మించి చిన్నప్పటి నుంచి అనేక కష్టాలను ఎదుర్కొని పేద ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఎం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై సిపిఎం పార్టీలో చేరారు. రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ విస్తరణ కోసం ఆయన ఎంతో కృషి చేశాడు. ఇబ్రహీంపట్నంలో పేద విద్యార్థుల కోసం చదువుకునేందుకు జూనియర్ కళాశాల కోసం అనేక ఉద్యమాలు చేసి సాధించారు. కళాశాలలో విద్యార్థి ఎన్నికలలో ఏబీవీపీ పై ఎస్ ఎఫ్ ఐ ఘన విజయం సాధించారు. ఇబ్రహీంపట్నంలో రోజురోజుకు సిపిఎం పార్టీ ఎదుగుదల ను ఓర్వలేక 19 89 అక్టోబర్ 26న రాత్రి 9 గంటలకు ఇబ్రహీంపట్నం పెట్రోల్ బంక్ లో పెట్రోల్ పోసుకొని ఆర్ఎస్ఎస్, బిజెపి, కాంగ్రెస్ గుండాలు లింగంపల్లి గేటు వద్ద కాపుగాసి అతి దారుణంగా హత్య చేయడం జరిగింది. పేద ప్రజలను కూడగట్టి సంఘం పెట్టి చైతన్యం చేస్తుంటే ఓర్వలేని



దుర్మార్గులు పాషా నరహరిని చంపడం చాలా దుర్మార్గమని నియోజకవర్గ ప్రజలందరూ నేరస్తులపై ఉగ్రరూపంగా నిలిచారు. అటువంటి సమయంలో సిపిఎం పార్టీ నేతలు ప్రజల కోసం సిపిఎం పార్టీ నాయకులు ఎంత మంది మరణించిన మనసులను సంపటం మార్క్సిస్ట్ సిద్ధాంతం కాదని నేతలు చెప్పడంతో తన కోపాన్ని పార్టీ కార్యకర్తలు తగ్గించుకున్నారు. నేటి యువతరానికి పాషా నరహరి రాజకీయాలకు అవసరమని వారు గుర్తు చేశారు. 35 సంవత్సరాలు ఆయన మనలో లేకున్నా ఈరోజు వరకి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య, శాఖ కార్యదర్శి సిహెచ్ సత్యం, అచ్చన్న నరసింహ, అచ్చన్న రమేష్, మస్కు గణేష్, మచ్చ జంగయ్య, బండి కంటి శ్రీను, యాదగిరి, నరసింహ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ
ఆదివారం 27 అక్టోబర్ - 2024

## ఎమ్.పి. నిధుల నుంచి వీధి దీపాలు ఇవ్వడం జరిగింది

### - చామల కిరణ్ కుమార్ రెడ్డి



**చండూర్ అక్టోబర్ 26 (శాసనసభ న్యూస్) :** ఉడతల పెల్లి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేయని వీధి దీపాలకు. మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎంపీ నిధులతో చామల కిరణ్ కుమార్ రెడ్డి కొత్త లైట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గంట తులసయ్య, చిలుముల రమేష్, కావలి మల్లయ్య, కావలి సురేష్, పుల్కరం మారయ్య,గంటేకంపు ముత్యాలు, కావలి శంకరయ్య, తదితరులు పాల్గొన్ని లైట్లు మంజూరు చేసినందుకు గాను ఎమ్మెల్యే, ఎంపీ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తాం...

### సిపిఎం జిల్లా కమిటి సభ్యులు: కిషన్.




**తుర్కయంజాల్, అక్టోబర్ 26 : (శాసన సభ ) :** ప్రజా పోరాట యోధులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతులు సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా ఉద్యమ నిర్మాతలు కామ్రేడ్ మహబూబ్ పాషా నరహరి ల 35వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కన్వీనర్ డి.కిషన్ పార్టీ సీనియర్ నాయకులు కె.అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో రాగన్నగూడలోని పార్టీ కార్యాలయంలో అమరులు పాషా నరహరి గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 సంవత్సరాల క్రితం ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా, ప్రజలను విముక్తి చేయడం కోసం, దున్నేవానికి భూమి క ఇవ్వాలని ఆనాడు గ్రామ గ్రామాన తిరిగి పేద ప్రజలందరినీ ఏకం చేసి ఎర్రజెండా అండతో అనేక భూ పోరాటాలు, కూలి పోరాటాలు నడిపిన చరిత్ర పాషా నరహరి గార్లకు ఉందని అన్నారు. ఎర్రజెండా నాయకత్వన ప్రజలందరినీ చైతన్యపరిచి గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు.వారి నాయకత్వాన్ని చూసి ఓర్వలేక ఈ ప్రాంతంలో ఉన్నటువంటి భూస్వాములు పెత్తందారులు మతోన్మాద మూకలు వారిని అర్ధరాత్రి దారి కాచి అతి దారుణంగా హత్య చేశారని అన్నారు. వారందించిన స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ ప్రజలను చైతన్య పరుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు మండల సత్యనారాయణ జంగిలి ఆశీర్వాదం ,బడుగు శంకరయ్య, పల్లె కృష్ణ, పగిళ్ల మధు ,అరెడ్ల మాధవరెడ్డి, మండల విజయ్ కుమార్, తోడే కృష్ణ కుమార్, మహమ్మద్ జాఫర్, వస్కుల భాస్కర్, నరేష్ ,రవికుమార్ ,తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ చౌరస్తాలో బెటాలియన్ పోలీస్ కుటుంబ సభ్యుల ధర్నా

- సాగర్ ప్రధాన రహదారిపై ధర్నా భారీగా ట్రాఫిక్ జాం
- ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలంటూ పోలీస్ కుటుంబాల సభ్యులు
- మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి తో వాగ్వాదానికి దిగిన పోలీస్ కుటుంబ సభ్యులు










**ఇబ్రహీంపట్నం, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 26 :** ఇబ్రహీంపట్నం నాగార్జునసాగర్ హైవేపై బేటాలియన్ పోలీసు కుటుంబాల పిల్లలతో సహా మహిళలు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి చౌరస్తాలో ధర్నా నిర్వహించగా, బెటాలియన్ పోలీసుల కుటుంబాల మధ్య స్థానిక పోలీసుల మధ్య తోపులాట జరిగింది.మహేశ్వరం డీసీపీ ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఒక్క సరిగా ఉధృతంగా మారిన ధర్నాతో ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై కిలోమీటర్ మేర భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. డిస్టిక్ నుండి వచ్చే బస్సులు జరిగిన ధర్నా వల్ల సుమారు పది కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా గ్రూప్-1 పరీక్ష రాస్తున్న వారు చాలా ఇబ్బందికి గురయ్యారని తెలుస్తోంది. ఈ సందర్భంగా బేటాలియన్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల తరహాలో మన రాష్ట్రంలోనూ ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని,ఏక్ పోలీస్ విధానం అమలయ్యే పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. కనీసం డెలివరీ టైంలో కూడా భర్త దగ్గర లేకపోవడం చాలా బాధాకరమని బెటాలియన్ పోలీస్ సిబ్బంది కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఉద్యోగం పేరుతో ఇంటికి సమయానికి రాకపోవడంతో పిల్లలు తండ్రిని గుర్తించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బెటాలియన్ వృత్తి వల్ల అనారోగ్యం పాలవుతున్నారని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు.బ్రిటిష్ కాలం నాటి విధి విధానాలను ప్రస్తుత కాలానికి మార్చాలన్నారు.ఒకే చోట ఐదు సంవత్సరాలు పోస్టింగ్ ఇచ్చి, ఫ్యామిలీలకు కూడా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని,బెటాలియన్ వ్యవస్థలో ఫటిక్ పేరుతో చేసే వెట్టి చాకిరీ నశించాలన్నారు.హెూమ్ శాఖ ప్రభుత్వం చేతుల్లోనే ఉందని, తమ బ్రతుకులు కూడా సీఎం చేతుల్లోనే ఉన్నాయి అంటూ వి వాంట్ జస్టిస్ నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు.ఉన్నతాధికారుల ఇండ్లలో బానిస బతుకుల నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు.హెూం శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి, విధి విధానాలు, జీవనశైలి ఒకే విధంగా ఉండాలని, డిమాండ్ చేస్తూ, చిన్నపిల్లలతో ధర్నా, రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు గట్టి బందోబస్తు నిర్వహించగా సిఐలు, ఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాలను దొంగి లించి న నలుగురు అరెస్ట్

- సాధువుల వేషంతో ప్రజలను మోసం చేస్తున్న వైనం
- మాల్ చెక్పోస్ట్ వద్ద దొంగలను పట్టుకున్న పోలీసులు
- సీఐ శంకర్ కుమార్



**యాచారం శాసనసభ న్యూస్ ( అక్టోబర్ 26) :** బంగారు ఆభరణాలను దొంగిలింతకు పాల్పడిన నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. సిఐ శంకర్ కుమార్ శనివారం తెలిపిన వివరాల మేరకు ఈనెల 23న తక్కల్లపల్లి గేటు వద్ద అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ దెంది మాధవరెడ్డి దారిలో నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఇంతలోనే సాధువుల వేషధారణలో ఉన్న నలుగురు వ్యక్తులు తెలుపు రంగు కారులో వచ్చి ఇక్కడ సేద తీయడానికి అనుకూలమైన ప్రదేశం ఏదైనా ఉందా అంటూ మాటలతో మధ్య పెట్టారు. అనంతరం తమ వద్దనున్న రుద్రాక్ష విభూది ఇచ్చి అతని వద్దనున్న అర్ధతులం బంగారు ఉంగరాన్ని ఇస్తే పూజలు చేసి ఇస్తామని నమ్మబలికారు. దీంతో వారి మాయమాటలు నమ్మి ఆయన తన వద్దనున్న ఉంగరాన్ని ఇవ్వగానే వెంటనే నలుగురు దొంగలు అక్కడినుంచి పారిపోయారు. కాగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఈనెల 25న మాల్ చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా తనిఖీల్లో ఉంగరాన్ని దొంగలించిన నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారని పేర్కొన్నారు. ఎ -1గా కవార్నాద్.(40), ఎ -2 గా సావ్ నాద్ (32), ఎ -3 గా పర్దేశి నాద్ (25), ఎ -4గా ప్రేమ్ నాథ్ (22) నిందితులుగా గుర్తించినట్లు పేర్కొన్నారు. కాగా వీరంతా గుజరాత్ రాష్ట్రానికి చెందిన వారని పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిని జైలుకు తెలిపారు.

# ఆదిభట్ల,పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సిపి సుధీర్ బాబు



**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 26 :** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ శనివారం నాడు ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించి, రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# ఎల్ఈడి లైట్లు మంజూరు చేయడం హర్షనీయం




**మంచాల, శాసనసభ నియోజకవర్గ అక్టోబర్ 26 :** మంచాల మండలం అస్మత్పూర్ గ్రామపంచాయతీకి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి 28 ఎల్ఈడీ లైట్లు అందజేశారు. శనివారం అస్మత్పూర్, అనుబంధ గ్రామం చాంద్ ఖాన్ గూడ గ్రామాలలో ఎల్ఈడి లైట్ల ఏర్పాటును కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మంథని వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుపనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామానికి ఎల్ఈడి లైట్లు అడిగిన వెంటనే మంజూరు చేయించినందుకు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, మాజీ జెడ్పీటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి సహకారంతో దశలవారీగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు సాయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ బోళ్ల జంగయ్య,మాజీ వార్డు మెంబర్లు మాదం సత్తయ్య ముదిరాజ్, మంతని పర్వతాలు యాదవ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలగోని గాలయ్య గౌడ్, పుట్ట మల్లేష్ యాదవ్,గొడుగు అర్జున్, మాధం ప్రవీణ్, జనార్దన్, యాదయ్య,మంథని బాలరాజు యాదవ్, గ్రామపంచాయతీ సిబ్బంది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపిన వేములవాడ వార్డ్ ఆఫీసర్స్



**కొత్తకోట, అక్టోబర్ 26,(శాసన సభ ) :** కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్న మామిండ్ల జయరాములుపై దాడిజరగడాన్ని వేములవాడ వార్డ్ ఆఫీసర్స్ తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ కమిషనర్ కు శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. నల్ల బ్యాడ్జీలతో దాడిని ఖండిస్తూ నిరసన తెలిపినట్లు వార్డు ఆఫీసర్ మల్లారం అర్జున్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం సిగ్గుచేటని, వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# భారతి డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా





**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 26 :** చింతపల్లి మండలం వెంకటేశ్వర నగర్, మాల్ భారతి జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ ఫ్లాక్స్ ఖాన్ కంపెనీలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా శనివారం నిర్వహించడం జరిగింది. మాల్ పరిసర ప్రాంతాల్లోని చింతపల్లి, కురుమేడు, మర్రిగూడ,ఎరుగండ్లపల్లి, తిరుగండ్లపల్లి తదితర పరిసర ప్రాంత గ్రామాల నిరుద్యోగ యువతులు 75 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది.కాగా తగిన అర్హతలను బట్టి ఇంటర్వ్యూలో 35 మందిని సెలెక్ట్ చేశామని మేనేజర్ మురళి, హెచ్ఆర్ మహేష్ తెలిపారు. ఎస్ కే ఎస్ ఎస్ సిబ్బంది డీఎంకే మురళి, కృష్ణ, భారతి, చంద్రశేఖర్, చాలా కృషి చేశారు. భారతి కాలేజ్ మేనేజ్మెంట్, కాలేజీ లెక్చరర్లు ప్రిన్సిపల్ జాబ్ మేళాకు ఎంతో కృషి చేశారు చింతపల్లి చుట్టుముట్టు గ్రామాల నిరుద్యోగ యువతులు జాబ్ మెల్లలో పాల్గొన్నారు.

# ఎంపీ నిధులనుంచి వీది దీపాలు మంజూరు



**చండూర్, అక్టోబర్ 26 (శాసనసభ న్యూస్) :** ఉడతలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పనిచేయని వీధి దీపాలకు. బదులుగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎంపీ నిధులతో చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎల్ఈడి లైట్లు మంజూరు చేయడం జరిగింది. త్వరలో ఈ వీధి దీపాలు స్తంభాలకు అమరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గంట తులసయ్య, చిలుముల రమేష్, కావలి మల్లయ్య, కావలి సురేష్, పుల్కరం మారయ్య,గంటేకంపు ముత్యాలు, కావలి శంకరయ్య, తదితరులు లైట్లు మంజూరు చేసినందుకు గాను ఎమ్మెల్యే, ఎంపీ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఛలో నల్లగొండ 29 న జరిగే ధర్మయుద్ధ మహాసభ విజయవంతం చేయండి



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 26 :** ఈనెల 29న నల్లగొండలో జరిగే మాదిగ ధర్మ యుద్ధ మహాసభనువిజయవంతం చేయాలని, ఎం ఆర్ పి ఎస్ చింతపల్లి మండల అధ్యక్షుడు కొడుదుటి లక్ష్మణ్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం చింతపల్లి మండల ఎం ఆర్ పి ఎస్, అనుబంధ నాయకులతో కలిసి శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో మాట్లాడుతూ ఆగష్టు 2 తేదీన నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగ, మాదిగ ఉపకులాల,వర్గీకరణను అమలు చేస్తానని, హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేస్తున్నారని, రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్లక్ష్య ధోరణికి,మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమానికి,మహాజన నేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, హాజరవుతున్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు మరియు అనుబంధ సంఘాలు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో వచ్చి సభను విజయవంతం చేయవలసింది గా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణయ్య మాదిగ,బావండ్లపల్లి చెన్నయ్య మాదిగ, మాసని పెద్దయ్య మాదిగ, ఆరెకంటి యాదగిరి మాదిగ, జిల్లా కార్యదర్శి కుర్మేటి వెంకటరమణ, ఎర్ర కిరణ్ మాదిగ, నల్ల కాశయ్య మాదిగ, కోడిదుటి జంగయ్య మాదిగ,కోడిదుటి శంకర్ మాదిగ, ముస్కు శ్రీను మాదిగా, భూషిపాక శ్రీను మాదిగా, ఊరే భాస్కర్ మాదిగ, దామెర రామకృష్ణ మాదిగ,నల్ల ముత్తయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.